క్లుప్తంగా

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్‌ను సత్కరిస్తున్న ఐక్య వేదిక నాయకులు

వైరా: వైరా తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జగదీశ్వర ప్రసాద్‌ను బుధవారం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్వాగతం పలికారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పూర్ణకంటి రామారావు, ఓర్సు శ్రీనివాసరావు, సంపసాల వెంకటేశ్వర్లు, దరిపల్లి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, భాస్కర్ అప్పారావు, రత్నాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టం చేయాలి

సత్తుపల్లిరూరల్: దేశంలోని 60శాతం మంది వ్యవసాయ రంగంలో పని చేస్తున్న జనాభాకు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం చేయాలని ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సత్తుపల్లి తహసీల్ ఎదుట ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలు నియంత్రించాలని కోరారు. కార్యక్రమంలో కుంటా కృష్ణ, రాజు, ప్రసాద్, రామారావు, సీత, సుజాత, శ్రీను పాల్గొన్నారు.

తల్లాడలో అన్నదానం..

తల్లాడ: తల్లాడలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ కమిటీ తల్లాడలోని నిరుపేదలు, వివిధ పనులపై తల్లాడకు వచ్చే వారికోసం గత వారం రోజులుగా మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సాధన కమిటీ అధ్యక్షుడు మోదుగు ఆశీర్వాదం, మాజీ ఎంపీపీ రాము, మేడి బసవయ్య, వెంకటేశ్వర్లు, ప్రసాద్, యేసు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

మధిర: ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మధిర పట్టణంలోని ఠాగూర్ విద్యాలయానికి చెందిన విద్యార్థులకు బుధవారం రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఠాగూర్ విద్యాలయం కరస్పాండెంట్ యన్నం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో పాటుగా, పోటీ పరీక్షల్లో కూడా రాణిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల డైరెక్టర్ జ్యోతిర్మయి తదితరులు ఉన్నారు.

చిరస్మరణీయుడు చెన్నయ్య

కొణిజర్ల: జీవితాంతం ఎర్రజెండా వదలకుండా పేద ప్రజల పక్షాన పోరాడిన బానోత్ చెన్నయ్య చిరస్మరణీయుడని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కొనియాడారు. మండలంలోని తనికెళ్లలో బుధవారం చెన్నయ్య సంస్మరణ సభ యాసా వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ.. నేటి పాలకులు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కేవలం పార్టీలో చేరికలు, మార్పులు చేర్పుల పైనే శ్రద్ధ పెడుతున్నారు. యువత ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే అమరులకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. కార్యక్రమంలో నాయకులు యర్రా బాబు, జితేంతర్‌రెడ్డి, సత్యం, విష్ణుమూర్తి, శంకరరావు, నాగరాజు, సైదారావు, ఏసు, భాస్కర్, సూర్యనారాయణ, రత్తమయ్య, ఆంథోని, జానీమియా, సీతారాములు, రాములు, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి



ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్న వైద్యురాలు వసంత

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండల పరిధిలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో 18 సంవత్సరాల వయస్సు కలిగిన దివ్యాంగ పిల్లలకు బుధవారం ఫిజియోథెరపీ వైద్య సేవలను అందించారు. ఈ సేవలతో పిల్లల్లో శారీరక, మానసిక పరిపక్వత కనబడుతుందన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేవీఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, భవిత కేంద్రం సంరక్షురాలు అరికొట్ల లలితకుమారి పాల్గొన్నారు.

కౌలు రైతుపై కనికరమేది..?

- రుణాల కోసం అన్నదాతల ఇక్కట్లు
- ఊసే లేని రుణ అర్హత కార్డులు
- అధిక వడ్డీలకి పంట రుణాలు
- సాగు చేయలేమంటున్న అన్నదాతలు



చింతకాని: రైతు దేశానికి వెన్నెముక అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయానికి కౌలురైతు అయువుపట్టు. వ్యవసాయంలో ఒడిదుడుకులు ఎదురైన ప్రతిసారీ ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగంలో అత్యధికులు కౌలురైతులే ఉన్నారు. దీంతో 2015లో ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలను అందించాలనే లక్ష్యంతో రుణ అర్హత కార్డు (ఎల్ఈసీ)లను జారీ చేసింది. ఆ తర్వాత వాటి ఊసే లేదు. మండలంలో కౌలు రైతులకు సంబంధించి అధికారిక లెక్కలు ఏమీ లేవు. ప్రభుత్వం మండలంలోని కౌలు రైతులు సుమారు 2 వేల మందికి పైగా ఉండగా వారిలో కేవలం 436 మందికి మాత్రమే రుణ అర్హత కార్డులను మంజూరు చేశారు. ఈ కార్డులను పొందిన 436 కౌలు రైతుల్లో కేవలం 81 మంది బ్యాంకుల్లో మాత్రమే రూ.11.50 లక్షల పంట రుణాలను అందజేసింది. ప్రతి ఏడాది వ్యవసాయ భూములను కౌలుకు తీసుకుని పంటలను సాగుచేసే రైతులు సంఖ్య పెరుగుతూనే ఉన్నప్పటికీ ప్రభుత్వం వారి గురించి ఆలోచన చేయటం లేదు.

ప్రైవేట్ వ్యాపారులే దిక్కు..

కౌలు సాగుదారులను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రతీ ఏడాది పంట రుణాలకై ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ ఏడాది వానాకాలం సీజన్ ప్రారంభమవడంతో కౌలు రైతులు సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో వారికి పెట్టుబడులే ప్రధాన సమస్యగా మారింది. కౌలు రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పడమే కానీ ఆచరణలో లేదు. కౌలు రైతుకు ఎటువంటి గుర్తింపు లేకపోవడంతో వారికి అందాల్సిన ఏ మేలు అందుకోలేకపోతున్నారు. సొంత భూమి ఉండి సేద్యం చేస్తున్న వారి ఖర్చులతో పోలిస్తే.. కౌలు సాగుదాలకు రెట్టింపు పెట్టుబడి అవుతుంది. వారు ఇదే జీవితంగా జీవిస్తుండడంతో ప్రైవేట్ వ్యాపారుల వద్ద వడ్డీలకు తెచ్చిమరీ సాగు చేస్తున్నారు.

రుణాలు అందక రైతుల ఆవేదన..

ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా రైతులకు అందించే పెట్టుబడి సాయం ఎకరానికి రూ.10 వేలతో పాటుగా పంటరుణాలు, పంట నష్ట పరిహారాలు, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు వంటి ప్రయోజనాలను కూడా తాము పొందలేకపోతున్నామని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ తీరుతో రాబోవు రోజుల్లో మరింత గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి పంటలపై పెట్టుబడి పెట్టి సాగుచేయగా పంటలు దెబ్బతిని అప్పుల భారం అధికమై అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాలపడటం తప్ప మరో మార్గం ఉండటం లేదని కౌలు రైతులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంటల సాగుకు రుణాలను ఇప్పించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

రుణాలు అందించాలి..



పెరిగిన పెట్టుబడి ఖర్చులతో పంటల సాగు కష్టతరంగా ఉంది. గతేడాది కౌలుకు తీసుకుని మిర్చి పంటను సాగు చేశాను. గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయాను. బ్యాంక్‌లు పంట రుణాలు ఇవ్వక బయట వడ్డీలకు తెచ్చి పంటలను సాగుచేస్తే అప్పులే మిగిలాయి. ప్రభుత్వం, బ్యాంక్‌లు పంట రుణాలను అందించి ఆదుకోవాలి.

– చిర్ర నారాయణ, కౌలు రైతు, మత్కేపల్లి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

ఎర్రుపాలెం: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని జిల్లాపరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని జమలాపురం గ్రామంలో ఎస్‌డీఎఫ్ కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, సర్పంచ్‌లు ముల్పూరి స్వప్న, మొగిలి అప్పారావు, సొసైటీ చైర్మన్ ముల్పూరి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ఉయ్యూరు మల్లిక, మొగిలి అప్పారావు, ఎంపీటీసీలు సగ్గుర్తి కిశోర్, సూరానేని రామకోటేశ్వరరావు, టీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ వేమిరెడ్డి బాలరాఘవరెడ్డి, నాయకులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం..

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ ఇన్‌చార్జ్ ఎర్నెస్ట్ పాల్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయండి



ఎర్రుపాలెం: రాజులదేవరపాడులో మాట్లాడుతున్న వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి

సత్తుపల్లి: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్న సందర్భంగా వచ్చే నెల 2వ తేదీన ఖమ్మంలో ఏర్పాటుచేస్తున్న బహిరంగసభను విజయవంతం చేయాలని పలువురు కోరారు. సత్తుపల్లిలో బుధవారం జరిగిన ముఖ్య అనుచరుల సమావేశంలో కొండూరు సుధాకర్ మాట్లాడారు. సభకు భారీగా జన సమీకరణ చేసేలా దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మందపాటి ముత్తారెడ్డి, ఉడతనేని అప్పారావు, తోట సుజలరాణి, గణేష్, మందపాటి పద్మజ్యోతి, రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని బుధవారం శ్రీరామ కల్యాణమండపంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు, సర్పంచ్ రామారావు మాట్లాడారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ రమేష్, ఎంపీటీసీ స్వర్ణలత, నాయకులు రమేష్, ప్రసాద్, శాంతకుమార్, కృష్ణారావు, శ్రీను, సైదా, అబ్దుల్లా, రాజేష్, ముత్తారావు తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు: రాహుల్ భహిరంగ సభను జయప్రదం చేయాలని మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్ తెలిపారు. స్థానిక ఠాగూర్ కల్యాణ మండపంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ విజయభాయి, నాయకులు వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, స్వర్ణప్రహ్లాదరావు, లచ్చిరాంనాయక్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని రాజులదేవరపాడు గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు ప్రతాపరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాగిరెడ్డి, కృష్ణారావు, లక్కిరెడ్డి నర్సిరెడ్డి, నారాయణ, ప్రశాంత్, పిచ్చిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వరరావు రెడ్డి ఉన్నారు.

గర్భిణులకు వరం.. కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు



గర్భిణులకు న్యూట్రీషన్ కిట్లను అందిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

సత్తుపల్లిటౌన్: తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రీషన్ కిట్లు గర్భిణులకు వరమని సత్తుపల్లి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలోనే కాన్పులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, హెడ్ నర్సు హైమావతి, స్టాఫ్‌నర్సు ఇందిరా పాల్గొన్నారు.

దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం



తల్లాడ: మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఎర్రుపాలెం/తల్లాడ: దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సూచించారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలోని భీమవరం గ్రామంలో, తల్లాడ మండలంలోని తల్లాడ, కల్లూరు గ్రామాల్లో నిర్వహించి సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. పార్టీ కార్యక్రమం – నిర్మాణం అనే అంశంపై కార్యకర్తలకు, నాయకులకు బోధించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులు అండగా ఉంటాయన్నారు. రానున్న ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించటమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య, బేతి శ్రీనివాసరావు, షేక్ లాలా, ఆంగోత్ వెంకటేశ్వర్లు, సగుర్తి సంజీవరావు, జార్జి టెన్నిసన్, రామి శెట్టి సురేష్, నాగులవంచ వెంకటరామయ్య, షేక్ నాగుల మీరా, యరమల వెంకటనారాయణరెడ్డి, దివ్వెల వీరాంజనేయులు, గొల్లపూడి శ్రీహరినారాయణ, గొర్రాజు రాములు, కూడెల్లి నాగేశ్వరరావు, కోటి సుబ్బారెడ్డి, చిత్తారు కిషోర్, సీపీఎం సత్తుపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జ్ మాచర్ల భారతి, సీపీఎం జిల్లా నాయకులు తాతా బాస్కర్‌రావు, సీపీఎం మండల కార్యదర్శి రామలింగేశ్వరరావు, షేక్ మస్తాన్, నల్ల మోతు మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ విస్తృత ప్రచారం..

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లో మండల కాంగ్రెస్ నాయకుడు కంభంపాటి కాంతారావు నాయకత్వంలో గడపగడపకు పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రను ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ రావి నాగేశ్వరరావు, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డిలు కాంగ్రెస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కరపత్రాలతో ఇంటింటికీ తిరుగుతూ.. డోర్ స్టిక్కర్లను అంటిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఐ.కృష్ణ, ఎస్‌కే బాజీ, ఉమామహేశ్వరచారి, దేవా ప్రియుడు, పాస్టర్ జ్యోతి, మంగమ్మ, రాధ, మరియమ్మ పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఏన్కూరు: ఆర్‌బీఐ వారి ఆర్థిక అక్షరాస్యత క్విజ్ పోటీల్లో ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతి సాధించారు. తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిజర్వ్‌బ్యాంక్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీహెచ్ ఆకర్ష, దీపిక, మనస్విని తృతీయబహుమతి సాధించారు. వీరికి రూ.3 వేల నగదు అందించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలా అభినందించారు.

కేన్సర్ బాధితురాలికి ఆర్థిక చేయూత

కారేపల్లి: మండలంలోని గంగారంతండా గ్రామానికి చెందిన భూక్యా సేవకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ రమేష్, భూక్యా సాములు, భూక్యా బన్సిలాల్, నూనావత్ శ్రీను, ధరావత్ రాజు, గోపి, రమేష్, జక్కుల కొండలు, శివ, కల్యాణ్, బాసుసింగ్, నరేష్, భూక్యా సురేష్, బాషా పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

బోనకల్: రైతులు తమ పశువులకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని వైద్యాధికారి అన్వేష్ అన్నారు. బుధవారం మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో పశువులకు గురక, జబ్బవాపు వ్యాధికి టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలకరి జల్లులకు పచ్చిక తిన్న పశువులకు ఈ వ్యాధి సోకుతుందని, దాని నివారణకు అన్ని గ్రామాల్లో టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పశువుల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు బెల్టులు, టైలు పంపిణీ

కల్లూరురూరల్: మండలంలోని బత్తులపల్లిలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 60మంది విద్యార్థులకు బెల్టులు, టైలు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ సభ్యుడు చలువాది నగేష్ కుమారుడు వెంకట్ సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు బెల్టులు, టైలు పంపిణీ చేశారు. ఈ విద్యా సంవత్సరం 9.5 జీపీఏ సాధించబోయే విద్యార్థులకు రూ.5,000లు పారితోషికం అందించనున్నటు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పాకాలరమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు సురేష్, నారాయణరావు, అనీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లిటౌన్: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బుధవారం సత్తుపల్లి మున్సిపాల్టీలోని 6వ వార్డు ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరి సహకారంతో ఈ నియోజకవర్గంలో మూడు సార్లు గెలిచానన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఇక్కడ మరింత అభివృద్ధి జరిగిందన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదని, పూర్తి విశ్వాసం, మనోధైర్యం ఇస్తామన్నారు. చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో రోజుకో వార్డు చొప్పున ఆత్మీయ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 6వ వార్డులో రూ.90 లక్షలతో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామని.. ఇంకా ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు కొత్తూరు ఉమా, ఆత్మకమిటీ చైర్మన్ వాసు, పట్టణ అధ్యక్షుడు రఫీ, ఉపాధ్యక్షుడు నాని, మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలీ, చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి, హనుమంతురావు, వీరపనేని బాబి, కాశీం, భాషా, మధు, శ్రీను, అంకమరాజు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వైరారూరల్: మండలంలోని విప్పలమడక గ్రామానికి చెందిన మేడా లక్ష్మీకి సీఎం సహాయనిధి చెక్కు మంజూరైంది. ఈ చెక్కును ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ బుధవారం లక్ష్మీ ఇంటికి వెళ్లి అందించారు. అనంతరం సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య సతీమణి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముసలిమడుగులో నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, బాణాల వెంకటేశ్వర్లు, పసుపులేటి మోహన్‌రావు, లాల్ మహ్మద్, కృష్ణారావు, ఎంపీటీసీ సంజీవరావు పాల్గొన్నారు.

సీపీఎం పోరాట ఫలితమే.. పోడు పట్టాలు



మాట్లాడుతున్న భూక్యా వీరభద్రం నాయక్

కారేపల్లి: సీపీఎం పోరాట ఫలితమే.. పోడుదారులకు అటవీ హక్కు పత్రాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేసేందుకు సిద్ధమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యా వీరభద్రం నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవనంలో జరిగిన పోడుదారుల సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ నెల 30న ఖమ్మం జిల్లాకు చెందిన 6,598 మంది పోడుదారులకు 12,470 ఎకరాలకు ప్రభుత్వం హక్కులు ఇచ్చే ఏర్పాటు చేసిందన్నారు. దీనిలో పోడు ఉద్యమ కేంద్రమైన సింగరేణి మండలంలో అధికంగా 1,564 మందికి అటవీహక్కుపత్రాలను అందజేయనుందన్నారు. ఫారెస్ట్ అధికారులు ప్లాంటేషన్ వేసేందుకు మాణిక్యారం, ఎర్రబోడు పోడుసాగుదారుల నుంచి భూమిని తీసుకొని ప్రత్యామ్నాయంగా వేరే పోడు భూమిని చూపిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ఈ క్రమంలో జరిగిన పోడుగర్జనలో పోడుదారులపై కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికీ సీపీఎం అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బన్సిలాల్, సీపీఎం మండల కార్యదర్శి నరేంద్ర, నాయకులు రామారావు, దేవప్రకాశ్, సీతారాములు, మల్లయ్య, ఏకాంబరం, పెంటయ్య, రాంకోటి, శోభన్ పాల్గొన్నారు.

తెలుగు జాతి ముద్దుబిడ్డ పీవీ



వైరా: పీవీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా/సత్తుపల్లి: తెలుగుజాతి ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలు కొనియాడారు. పీవీ నరసింహారావు 102వ జయంతి వేడుకలను బుధవారం వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పావని, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, మున్సిపల్ చైర్మన్ మహేష్, ఆత్మ చైర్మన్ వాసు, పట్టణబీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రఫీ, కార్యదర్శి అంకమరాజు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

కల్లూరు: సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఏఎస్సై ఆర్‌వీబీ చారి అన్నారు. బుధవారం కల్లూరులో యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, త్రిపుల్ రైడింగ్ చేయొద్దని తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ జి.ఉపేందర్, సుందరమ్, హెచ్‌జీ అగ్ని, డ్రైవర్ రమేష్ పాల్గొన్నారు.

సీపీఆర్, ఏఈడీలపై అవగాహన

పెనుబల్లి: సీపీఆర్, ఏఈడీలపై అన్ని శాఖల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డాక్టర్ చింతా కిరణ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని లంకాసాగర్ పీహెచ్‌సీలో అన్ని శాఖల అధికారులకు అత్యవసర సమయాల్లో సీపీఆర్ ఎలా చేయాలనే దానిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎస్సై సూరజ్, ఏసీడీపీఓ మెహరున్నీషాబేగం, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి గుట్ట భూములు పరిశీలన

ముదిగొండ: ముదిగొండలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి గుట్ట భూములను దేవాదాయశాఖ ఈఓ నారాయణచార్యులు, మండల సర్వేయర్ వెంకన్నలు బుధవారం పరిశీలించారు. లక్ష్మీనరసింహస్వామి గుట్టను పరిశీలించి భూములకు హద్దులు నిర్ణయించడానికి సర్వే నిర్వహించారు. గుట్ట భూములు సర్వేచేసి హద్దులు నిర్ణయించనున్నట్లు ఈఓ నారాయణచార్యులు తెలిపారు.

ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ

ముదిగొండ: ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో పదో తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులకు నోట్‌బుక్స్, ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దుర్గ, ఎంఈఓ ఇందిరాజ్యోతి, వైద్యాధికారిణి అరుణాదేవి, నోడల్ ఆఫీసర్ రాంమోహన్‌రావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ వేడుకలు

సత్తుపల్లిరూరల్: మండలంలోని రుద్రాక్షపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మండల పూజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆలయంలో గణపతి హోమం, వేంకటేశ్వరస్వామి, హనుమాన్ చాలీసా భజన కార్యక్రమాలు, విశేష పూజలు, కోలాట నృత్యాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం రేగళ్ల శ్రీదేవి, అలవాల ఇందిరాలు తమ భూ వివాదాన్ని పరిష్కరించినందుకు ఆలయ ధర్మకర్తలు దాసరి జైపాల్‌రెడ్డి, శ్రీలక్ష్మీరెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిరూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించి ఎంపీడీఓ సుభాషినికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మహాదేవ లక్ష్మి, జరీనా, సీత, కృష్ణవేని, భారతి, విజయలక్ష్మి, అనసూయ, జాన్సీరాణి, సక్కుబాయి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పోడు పట్టాలివ్వాలని ధర్నా

కల్లూరు: పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పేదలకు ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ మాట్లాడారు. నియోజకవర్గంలో పోడు సాగు చేస్తున్న పేదలందరికీ పట్టాలు పంపిణీ చేయాలన్నారు. అనంతరం ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు వేము రాంబాబు, కల్లూరు మండల కార్యదర్శి దయాకర్, చెరుకుపల్లి శాఖ కార్యదర్శి వీరభద్రం, పద్మ, రాజమ్మ, కృష్ణ, వెంకటాపురం శాఖ కార్యదర్శి బుచ్చాలు, కందుకూరు శాఖ కార్యదర్శి బింగి నాగ వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రామయ్య, అప్పారావు, సత్యవతి, సీతా మహాలక్ష్మి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఎంపీడీఓకు సమ్మె నోటీసును అందజేస్తున్న జీపీ వర్కర్లు

కారేపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ జీపీ వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. జూన్ 6నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నామని ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ నాయిబ్ లక్ష్మి, ఎస్సై పుష్పాల రమారావు లకు ముందస్తు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు నరేంద్ర మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల సమస్యలను పరిష్కరించటంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మయ్యిందన్నారు. కార్యక్రమంలో జీపీ వర్కర్ల సంఘం నాయకులు నాగేశ్వరరావు, ఎస్‌కే హుస్సేన్, యాదగిరి, కొమరయ్య, తిరపయ్య, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.